ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలి

● ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి భూ నిర్వాసితుల వినతి

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసిన బాధితులు

చౌటుప్పల్, అక్టోబర్ 22 : ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని బాధితులు కోరారు. చౌటుప్పల్, భువనగిరి, గజ్వేల్ ప్రాంతాల్లోని వివిధ గ్రామాల ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్డు మూలంగా పంట భూములు కోల్పోతున్నామన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి అలైన్‌మెంట్ మార్చాలని లేదా బహిరంగ మార్కెట్ విలువ ఇప్పించాలని విన్నవించారు. ఓఆర్ఆర్ నుంచి నాలుగు రహదారులను ట్రిపుల్ ఆర్‌కు 40కిలోమీటర్ల దూరంలో తీసుకున్నారని, చౌటుప్పల్, భువనగిరి, గజ్వేల్ ప్రాంతాల్లో మాత్రం 28కిలోమీటర్ల దూరంలో నిర్మిస్తున్నారని తెలిపారు. దీంతో అధిక మొత్తంలో భూములు కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఈ సమస్య తన దృష్టిలో ఉందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తానని బాధితులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, రైతు సంఘం నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, జోసెఫ్, వై.పాండు, సందగళ్ల మల్లేశ్‌గౌడ్, రాములుగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, మైసయ్య యాదవ్, నర్సింహ యాదవ్, రైతులు పాల్గొన్నారు.

భూములకు మార్కెట్ ధర ఇప్పించాలి

● ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి ట్రిపుల్ ఆర్ బాధిత రైతుల వినతి

మార్కెట్ ధర ప్రకారం నష్ట పరిహారం ఇవ్వాలని ఆర్డీఓ శేఖర్‌రెడ్డిని కోరుతున్న రైతులు

వలిగొండ, అక్టోబర్ 22 : ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న పహిల్వాన్‌పూర్ గ్రామ రైతులకు నష్టపరిహార సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు బహిరంగ మార్కెట్ ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ భూముల కోల్పోతున్న రైతులకు రిజిస్ట్రేషన్ విలువకు మూడింతల నష్ట పరిహారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతుల డిమాండ్ల నివేదికను పైఅధికారులకు పంపించి వారి ఆదేశాల ప్రకారం నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, శర్మ, ఆర్ఐ కరుణాకర్‌రెడ్డి, మనోహర్, రైతులు పాల్గొన్నారు.

'బీరప్ప గొర్రెలకాపరుల సంఘం ఎన్నికలు నిర్వహించాలి'

ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న బీరప్ప గొర్రెల కాపరుల సంఘం నాయకులు

భువనగిరి అర్బన్, అక్టోబర్ 22 : బీరప్ప గొర్రెల కాపరుల సంఘం ఎన్నికలు నిర్వహించేలా చూడాలని కోరుతూ ఆ సంఘం నాయకులు మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీరప్ప గొర్రెల కాపరుల సంఘం పదవీ కాలం గడిచి ఆరు నెలలు గడుస్తుందని, వెంటనే కొత్త కమిటీ ఏర్పాటుకు ఎన్నికలు నిర్వహించేలా చూడాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సంఘం నాయకులు రేగు బీరప్ప, ఇస్తారి, అంజయ్య ఉన్నారు.

రూ.10 నాణేల వినియోగంపై ప్రచారం

రూ.10 నాణేల వినియోగంపై అవగాహన ర్యాలీలో పాల్గొన్న పోచంపల్లి బ్యాంక్ ప్రతినిధులు, సిబ్బంది

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 22 : మార్కెట్‌లో 10 రూపాయల నాణేల వినియోగంపై పోచంపల్లి బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. 'పది రూపాయల కాయిన్స్ చట్టబద్ధమైనవి. వాటిని రోజువారీ లావాదేవీలకు ఉపయోగించవచ్చు' అనే కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలకు, వ్యాపార సంస్థలు, కిరాణం షాపులు, కూరగాయల మార్కెట్, పలు వ్యాపార షాపుల్లో కాయిన్స్ ఇచ్చి లావాదేవీలు జరుపాలని సూచించారు. కార్యక్రమంలో పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, సీఈఓ సీత శ్రీనివాస్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఏలె హరిశంకర్, సురపల్లి రమేశ్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండ మడుగు ఎల్లస్వామి, మక్తాల నర్సింహ, బిట్టు భాస్కర్, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, బ్రాంచ్ మేనేజర్ రచ్చ శ్రీనివాస్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సీజ్ చేసిన మత్తు పదార్థాల కాల్చివేత

సీజ్ చేసిన మత్తు పదార్థాలను కాల్చిన అధికారులు

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 22 : ఉమ్మడి జిల్లా పరిధిలో పలు కేసుల్లో స్వాధీన పర్చుకున్న మత్తు పదార్థాలను డ్రగ్ డిస్పోజల్ కమిటీ, నల్లగొండ డివిజన్ ఉత్తర్వుల ప్రకారం మండలంలోని తుక్కాపురం గ్రామ పరిధిలోని రోమా ఇండస్ట్రీస్‌లో మంగళవారం కాల్చివేశారు. నల్లగొండ ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆరు ఎక్సైజ్ ప్రొహిబిషనరీ స్టేషన్లలో నమోదైన 25కేసులకు సంబంధించిన 144కిలోల గంజాయి, 4.5 కిలోల గంజాయి చాక్లెట్లు, 40 మిల్లీలీటర్ల ఆశిష్ ఆయిల్‌ను దహనం చేసినట్లు నల్లగొండ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఎ.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ నల్లగొండ జిల్లా అధికారి బి.సంతోష్, భువనగిరి జిల్లా అధికారి ఎస్.సైదులు, సూర్యాపేట అధికారి ఆర్.లక్ష్మానాయక్, భువనగిరి, సూర్యాపేట, కోదాడ, రామన్నపేట ఎక్సైజ్ సీఐలు, భువనగిరి, ఆలేరు, కోదాడ, చండూరు, సూర్యాపేట ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు భరోసా ఇవ్వాలి : సీపీఎం

వలిగొండ, అక్టోబర్ 22 : రైతులకు రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. జాలుకాల్వ గ్రామంలో సోమవారం రాత్రి నిర్వహించిన పార్టీ గ్రామ శాఖ మహాసభలో వారు మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఊసెత్తడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తుర్కపల్లి సురేందర్, పబ్బు నారాయణ, నారి రామస్వామి, కిష్టయ్య, పరమేశ్, మారయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

వైభవంగా తిరువీధి సేవ

స్వామి, అమ్మవార్ల తిరువీధి సేవ ఊరేగిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 22 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి తిరువీధి సేవోత్సవం అత్యంత వైభవంగా సాగింది. మంగళవారం సాయంత్రం స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించారు. స్వామివారిని గరుడ వాహనంపై, అమ్మవారిని తిరుచ్చి వాహనంపై వేంచేపు చేసి ఊరేగించారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. తిరువారాధన, ఉదయం ఆరగింపు జరిపి స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో స్వయంభూ నారసింహస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి గజ వాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవను జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణతంతు చేపట్టారు. లక్ష్మీసమేతుడైన నారసింహుడిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా నిత్య తిరు కల్యాణ తంతు జరిపారు. స్వామివారి కల్యాణంలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయ ముఖ మండపంలో స్వామివారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులతో సువర్ణ పుష్పార్చన జరిపించారు. బంగారు పుష్పాలతో దేవేరులకు అర్చన చేశారు. సాయంత్రం స్వామివారికి దర్బార్ సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. రాత్రి ప్రధానాలయ ముఖ మండపంలో ప్రతిష్ఠామూర్తులకు తిరువారాధన, సహస్రనామార్చన జరిగాయి. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. క్షేత్ర పాలకుడైన ఆంజనేయస్వామికి ఆకుపూజ జరిగింది. ప్రధానాలయంతోపాటు విష్ణుపుష్కరిణి చెంతనగల ఆంజనేయస్వామికి పంచామృతాలతో అభిషేకం చేసి పూలమాలలతో అలంకరించారు. వెయ్యి తమలపాకులతో స్వామివారికి సహస్రనామార్చన జరిపి, వడ పప్పు, బెల్లం నైవేద్యంగా సమర్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వర కు దర్శనాలు కొనసాగాయి. సుమారు 8వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.12,37,662 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశ్‌కు వేద ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశ్

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశ్ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి సంప్రదాయ స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆశీర్వాద మండపంలో వారికి అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేశ్ ఉన్నారు.

ఆడ పిల్ల అమ్మకం జరుగలేదు

● సీడీపీఓ సైదులు

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ) : తుర్కపల్లి మండలానికి చెందిన ఓ ఆడపిల్ల విషయంలో కొనుగోలు, అమ్మకాలు జరుగలేదని, అధికారులు అవినీతికి పాల్పడలేదని జిల్లా బాలల పరిరక్షణ అధికారి పి.సైదులు తెలిపారు. ఈ నెల 17న తమకు సమాచారం రావడంతో అదే రోజు విచారణ నిర్వహించామని, తల్లిదండ్రులు పాపను పోషించలేమని తెలిపారని చెప్పారు. 21వ తేదీన పాపను బాలల సంక్షేమ సమితి ముందు హాజరుపరిచి, వారి ఆదేశాను సారం హైదరాబాద్‌లోని అమీర్‌పేట శిశువిహార్‌కు తరలించామని అన్నారు.

నాసిరకం సరుకులతో తినుబండారాలు తయారు చేసే వ్యక్తి అరెస్టు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 22 : నాసిరకం ముడి సరుకులతో తినుబండారాలు తయారు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. పట్టణ సీఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరిపల్లికి చెందిన చిన్న ఆనంద్ తన ఇంట్లో నాసిరకం సింథటిక్ కలర్‌ను ఉపయోగించి చేకోడీలు, మిక్చర్ తయారు చేసి విక్రయిస్తున్నాడు. తమిళనాడు నుంచి 20ఏండ్ల క్రితం యాదగిరిగుట్టకు వచ్చిన ఆయన కుటుంబం ఇదే వ్యాపారం చేస్తున్నది. విశ్వసనీయ సమాచారంతో పోలీసులు మంగళవారం ఆయన ఇంటిపై దాడి చేసి తనిఖీ చేపట్టారు. తనిఖీలో అజంతా సింథటిక్ బ్రైట్ గ్రీన్ కలర్ 2కిలోలు, అజంతా సింథటిక్ రస గుల్లా ఎరుపు రంగు 500 గ్రాములు, అజంతా సింథటిక్ కేసరి రంగు 500 గ్రాములు, ఐడాకోల్ సింథటిక్ సింథెట్ రంగు 500 గ్రాములు, 5లీటర్ల నలుపు రంగు నూనెతోపాటు 250 గ్రాముల చేకోడీలు, 6 మిక్చర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.

ఆడ శిశువు అనధికార దత్తతపై విచారణ

తుర్కపల్లి, అక్టోబర్ 22 : ఆడ శిశువును అనధికారికంగా దత్తత ఇచ్చిన సంఘటన తుర్కపల్లి మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై ఐసీడీఎస్ అధికారులు విచారణ చేపట్టారు. మండలంలోని ఓ మహిళ సెప్టెంబర్ 2న మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అప్పటికే ఆమెకు ఇద్దరు ఆడ పిల్లలు ఉండడంతో పోషించే స్థోమత లేక తమ బంధువులకు అనధికారిక దత్తత ఇచ్చింది. విషయం తెలుసుకున్న ఏఎన్ఎం, ఆశ వర్కర్లు ఐసీడీఎస్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దాంతో గ్రామానికి చేరుకున్న పై అధికారులు మహిళతో మాట్లాడి వివరాలు సేకరించారు. పాపను తిరిగి తీసుకువచ్చి తల్లిదండ్రుల వద్దకు చేర్చి కౌన్సెలింగ్ ఇచ్చారు.

ఆవు దూడలను తరలిస్తున్న వ్యక్తిపై కేసు

భువనగిరి అర్బన్, అక్టోబర్ 22 : ఆవు దూడలను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు. బీబీనగర్ మండలం కొండమడుగు సంత నుంచి భువనగిరి పట్టణానికి బీబీనగర్ మండలం రెడ్యా నాయక్ తండాకు చెందిన భూక్యా గణేశ్ బొలెరోలో ఇరుకుగా 10 దూడలు తరలిన్నాడు. వాహనాల తనిఖీ చేస్తున్న పట్టణ పోలీసులు దూడలను గుర్తించి హైదరాబాద్‌లోని జియాగూడ గోశాలకు తరలించారు. నిందితుడు గణేశ్‌ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కోతుల దాడిలో పలువురికి గాయాలు

మోటకొండూర్, అక్టోబర్ 22 : మండలంలోని ఆరెగూడెం గ్రామంలో కోతులు భీభత్సం సృష్టించాయి. గ్రామానికి చెందిన కొల్లూరి లక్ష్మి, నర్సింహులు, బర్ల సువర్ణపై మంగళవారం కోతులు గుంపుగా వచ్చి ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ దాడిలో వారికి తీవ్ర గాయాలు కాగా, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స తీసుకున్నారు. గ్రామంలో నెల రోజుల వ్యవధిలోనే కోతుల దాడిలో సుమారు 20 మంది గాయాల పాలయ్యారని గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి కోతులు బెడద నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

అభయ హత్య కేసు నిందితులను శిక్షించాలి

ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిరసన తెలుపుతున్న డాక్టర్లు, ఐఎఫ్‌టీయూ నాయకులు

ఆలేరు టౌన్, అక్టోబర్ 22 : డాక్టర్ అభయ హత్య కేసు దోషులను కఠినంగా శిక్షించి ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్దన్ అన్నారు. డాక్టర్ అభయకు న్యాయం చేయాలని కోరుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని జూనియర్ డాక్టర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెన్‌డౌన్ పోరాటానికి మద్దతుగా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ అభయ హత్య కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించి 2నెలలు గడిచినా ఎలాంటి పురోగతి లేదన్నారు. ఇది ప్రభుత్వ అలసత్వానికి, నిర్లక్ష్యానికి, కాలయాపనకు పరాకాష్ట అని విమర్శించారు. దోషులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు రజినీ, ప్రసాద్ రావు, శ్వేత, రాహుల్, నర్సింగ్ సిబ్బంది జి.మంజుల, ఎస్‌వీ సుజాత, స్వప్న, కవిత, హరినాయక్, స్వరూప, బాలమణి, రవి, రాజు, సమీర్, జయమ్మ, నాయకులు ఇక్కిరి సహదేవ్, గడ్డం నాగరాజు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతిరెడ్డి

భువనగిరి అర్బన్, అక్టోబర్ 22 : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పాండు అన్నారు. పట్టణంలోని సుందరయ్య భవన్‌లో మంగళవారం గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తూ వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. మల్టీపర్పస్ పేరుతో అనేక మంది కార్మికులను తొలగించాలని చూస్తుందని పేర్కొన్నారు. రిటైర్‌మెంట్ కార్మికులకు బెనిఫిట్ ఇవ్వాలని, కుటుంబం నుంచి ఒకరికి ఉద్యోగ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు యాదమ్మ, గడ్డం ఈశ్వర్, యాదగిరి, ఐలయ్య, రాము, రమేశ్, ఎల్లయ్య, ఎల్లమ్మ, పుష్ప, హేమలత, బాలరాజు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

● మున్సిపల్ చైర్మన్ రాజు

నీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, అక్టోబర్ 22 : మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణంలోని 14వ వార్డులో కంఠమహేశ్వర స్వామి దేవాలయం సమీపంలో నీసీ రోడ్డు పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం గణేశ్‌నగర్ కాలనీలోని డ్రైనేజీ పనులను పరిశీలించి మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తేవాలన్నారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు సందగళ్ల విజయ సతీశ్‌గౌడ్, బాబాషరీఫ్, కొయ్యడ సైదులు గౌడ్, గౌడ సంఘం నాయకులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, చింతకింది అంజయ్యగౌడ్, చెవ్వగోని వెంకటేశం గౌడ్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సీఐ

సీఐ సోలోమాన్‌రాజ్‌ను సన్మానిస్తున్న ఆటో డ్రైవర్లు

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 22 : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సీఐ సోలోమాన్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి ఆటో యూనియన్ డ్రైవర్లు పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం సీఐని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ వద్ద ఆటోకు సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలన్నారు. డ్రైవర్లందరూ యూనిఫామ్ ధరించడంతోపాటు ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చాలని సూచించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు కదిరె దశరథ, నాయకులు మల్లేశ్, రవి, కిష్టయ్య, మల్లయ్య, రాజశేఖర్, దుర్గయ్య పాల్గొన్నారు.

సీపీఎం పట్టణ కార్యదర్శిగా ఎంఏ ఇక్బాల్

ఆలేరు టౌన్, అక్టోబర్ 22 : సీపీఎం పట్టణ కార్యదర్శిగా ఎంఏ ఇక్బాల్ ఎన్నికయ్యారు. పట్టణంలో మంగళవారం జరిగిన పార్టీ పట్టణ రెండో మహాసభలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సభ్యులుగా మొరిగాడి రమేశ్, వడ్డెమాన్ బాలరాజు, బొప్పిడి యాదగిరి, తాళ్ల గణేశ్, చెన్న రాజేశ్, కాసుల నరేశ్, భువనగిరి గణేశ్, శాంత, గౌరవ సభ్యులుగా గనగాని మల్లేశం, మొరిగాడి చంద్రశేఖర్ ఎన్నికయ్యారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

● డీఈఓ సత్యనారాయణ

ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ప్రజ్ఞ పాటవాలను పరిశీలిస్తున్న డీఈఓ సత్యనారాయణ

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 22 : జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల కోసం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. పాఠాలు చెబుతున్నారా.. ఏం నేర్చుకున్నారు? పాఠాలు చదవండి అంటూ విద్యార్థుల ప్రజ్ఞ పాటవాలను తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీలు పూర్తయ్యాయని, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేదని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలకు సంబంధించి ఈ నెల 25 వరకు పనులు పూర్తి చేసేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనం పాత బకాయిలు మంజూరయ్యాయన్నారు. 8, 9, 10వ తరగతులకు గుడ్డుకు సంబంధించిన రేటు ప్రభుత్వం నిర్ణయించిన వెంటనే వాటి బిల్లులు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, పుష్పలత, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, కళావతి, జ్యోతి, విజయలక్ష్మి, సంధ్య, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలి

శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ శోభారాణి

ఆలేరు రూరల్, అక్టోబర్ 22 : ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని జడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామ మంచినీటి సరఫరా సహాయకులకు ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. నీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్, ఆలేరు ఏఈఈ సుప్రియ, ఎంపీఓలు, మంచినీటి సహాయకులు, కారోబార్లు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

వీడియో కాన్ఫరెన్స్‌లో డీఏఓ గోపాల్, రైతులు

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 22 : మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ శాస్త్రవేత్తలు మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించి పంటల సాగు, యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వరి, పత్తి పంటలో పాటించాల్సిన పద్ధతుల గురించి వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో డీఏఓ గోపాల్, ఏఓ అరుణకుమారి, ఏఈఓ మనీషా, రైతులు పాల్గొన్నారు.

మోటకొండూర్ మార్కెట్ కమిటీని తక్షణమే ప్రకటించాలి : బీఆర్ఎస్

విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ

మోటకొండూర్, అక్టోబర్ 22 : జీఓ 43 ప్రకారం మోటకొండూర్ మార్కెట్ కమిటీని తక్షణమే ప్రకటించాలని, మండలానికి చెందిన వారిని ఆలేరు మార్కెట్ కమిటీలో నియమించడం సరికాదని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ అన్నారు. ఈ కమిటీతో మోటకొండూర్ మండలంతోపాటు యాదగిరిగుట్ట, ఆలేరు, ర